తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | 16 జూన్ 2026
పేజీలు : 08

# నిధులు, విధులు హక్కుల కోసం పోరాడుదాం




- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్ధంగా నిధులు రాబడుదాం
- సర్పంచుల ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కారం
- వివిధ ప్రభుత్వాల నుండి సర్పంచులకు అనుకూలమైన పనులు
- తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ మాజీ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి

**వికారాబాద్ జూన్ 15 (జనం సాక్షి) :** వివిధ ప్రభుత్వాల నుంచి సర్పంచులకు అనుకూలమైన జీవోలు కోర్టు తీర్పులు నిధులు సాధించడంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం కీలకపాత్ర పోషించిందని తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ మాజీ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్ధంగా న్యాయబద్ధంగా రావలసిన నిధుల కోసం సర్పంచులందరం కలిసికట్టుగా పోరాడుదామని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల అనంతగిరి గుట్టలో హరితరిసార్ట్ లో ఏర్పాటు చేసిన సర్పంచుల చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చడానికి నిధులు రాబడుదామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి రావలసిన నిధులు, విధులు హక్కుల కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. సర్పంచుల సమస్యలను సాధనే లక్ష్యంగా సర్పంచుల సంఘాన్ని 1995 సంవత్సరంలో వైవిబి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. సర్పంచులకు అనుకూలమైన జీవోలు కోర్టు తీర్పులు నిధులు సాధించడంలో సంఘం కీలక పాత్ర పోషించిందని ఆయన చెప్పారు. ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా ఏకమై పోరాడుదాం అని ఆయన మరోసారి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖమ్మం నరేంద్ర, ప్రధాన కార్యదర్శి బాధేపల్లి సిద్ధార్థ, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్, మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీపీ ల సంఘము రాష్ట్ర అధ్యక్షులు శ్రీశైలం, మాజీ జడ్పీటీసీల సంఘము రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనన్న, మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘము అధ్యక్షులు మధుసూదన్ గుప్త, ప్రస్తుత రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘము అధ్యక్షులు శివారెడ్డి, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం

**చేవెళ్ల, జూన్ 15 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే విధానంపై మహిళా సంఘం సభ్యులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులకు పరిశుభ్రత, చెత్త నిర్వహణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. ప్రజలందరూ చెత్తను నిర్దేశిత పద్ధతిలో అందించి గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం
- విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జూన్ 15 (జనంసాక్షి) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో సాగాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి నూతన విద్యా సంవత్సరానికి ఆహ్వానం పలికారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు, క్రీడలు, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లు స్కిల్స్‌ను నేర్చుకొని వ్యాపారాన్ని వృద్ధి చేసుకోండి

**చైతన్యపురి ఎస్‌బిఎంటి రవీందర్**




**హయత్ నగర్, జూన్ 15 (జనం సాక్షి) :** చైతన్యపురిలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆఫీసులో (సిబి 16) లియోఫీ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్ల కొరకు ప్రతి నెల నాలుగోవ సోమవారం ఎడ్యుకేషన్ సెమినార్ "ఎల్ఐసి గురుకుల్"ను నిర్వహించనున్నట్లు, బ్రాంచ్ లియాఫీ అధ్యక్ష, కార్యదర్శి అంజిరెడ్డి, దాసయ్యలు తెలిపారు. ఈ సమావేశానికి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ టి రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై, బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో రోజు రోజుకి నూతన టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఏజెంట్లు వారి స్కిల్స్‌ను నేర్చుకొని, వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని వారు కోరారు. ఏజెంట్లకు ఇలాంటి ఎడ్యుకేషన్ సెమినార్లు నిర్వహిస్తున్న లియాఫీ సిబి 16 కార్యవర్గాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ లు ప్రతి నెల నాలుగవ సోమవారం మధ్యాహ్నం 2.30 - 5.00 గంటల వరకు చైతన్యపురి ఎల్ఐసి ఆఫీసులో సెమినార్ నిర్వహించబడుతుందని తెలిపారు. పెరుగుతున్న టెక్నాలజీతో మనం జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని, వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని వారు సూచించారు. సిబి 16 లియాఫీ ఈసీ మీటింగ్ నిర్వహించి కొని, జూన్ 17, 18 తేదీలలో నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో జరగబోయే లియాఫీ 18వ జనరల్ బాడీ సమావేశాలను దిగ్విజయంగా నిర్వహించుకోవాలని కార్యవర్గ సభ్యులు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో లియాఫీ హైదరాబాద్ డివిజన్ అధ్యక్షులు గూడ సీనయ్య, ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ దుబ్బా అనిల్ కుమార్, కోశాధికారి వెంకటేష్, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి మార్కెట్లలో ప్లాస్టిక్ కవర్ల నిషేధించాలి

- మదర్ సేవా సమితి డిమాండ్... కమిషనర్ సృజనకు వినతిపత్రం
- పర్యావరణ కాలుష్యం, మూగజీవాలు బలి
- హుడా ఎంఎంటిఎస్ షెడ్లను వ్యాపారులకు అందించాలి

**శేరిలింగంపల్లి, జూన్ 15 (జనం సాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివిధ కూరగాయల మార్కెట్లు, తోపుడు బండ్లు, షాపింగ్ కాంప్లెక్సులలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం ఇష్టానుసారంగా కొనసాగుతోందని, దీనిని తక్షణం నిషేధించాలని మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మాదాపూర్‌లోని సీఎంసీ కార్యాలయంలో కమిషనర్ సృజనను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూరగాయల మార్కెట్లు, పండ్ల మార్కెట్లు, తోపుడు బండ్ల వ్యాపారాలు, షాపులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా అతి పలుచని ప్లాస్టిక్ కవర్లను వ్యాపారులు వినియోగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారులు వీటిని ఉపయోగించి రోడ్లపై పడేస్తుండటంతో చెత్తకుప్పలు, ప్రధాన కూడళ్లు, జీవిపి ప్రాంతాల్లో పేరుకుపోతున్నాయని, మూగజీవాలు ఆకలితో ఆ ప్లాస్టిక్ కవర్లను కూడా తినేసి తీవ్ర రోగాల బారిన పడుతున్నాయని తెలిపారు. సమాజంలో మానవత్వం, జవాబుదారితనం, నైతిక విలువలు పతనం చెందుతున్నాయని, తాను బాగుంటే చాలు అనే ధోరణి వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కవర్ల వాడకంపై ఎలాంటి ఉపేక్షకు తావు లేకుండా వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తి నిషేధం అమలు చేయాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. హుడా ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్ సమీపంలోని షెడ్లను వ్యాపారులకు వినియోగంలోకి తీసుకురావడం ద్వారా వారికి వెసులుబాటు కల్పించి ప్లాస్టిక్ వాడకం కొంత మేరకు తగ్గించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవా సమితి ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టుశిక్షణ కార్యక్రమాలు దోహదం

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**హయత్ నగర్, జూన్ 15 (జనం సాక్షి) :** మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టుశిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడా డివిజన్ పరిధిలోని మైత్రి నగర్‌లో గతంలో కుట్టుశిక్షణ పొందిన మహిళల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ అందిస్తున్న బండి ప్రభావతిని అభినందించారు. టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితిని



మెరుగుపర్చుకోవచ్చున్నారు. శిక్షణ అనంతరం అందించే సర్టిఫికెట్ ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కుట్టుశిక్షణ మహిళా సాధికారతకు దోహదం చేస్తుందని, మహిళలు స్వంతంగా సంపాదిస్తే కుటుంబంలో, సమాజంలో వారి గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలు స్వయంగా కుట్టిన దుస్తులను ఎమ్మెల్యే పరిశీలించారు. జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు ఒక పీకో మిషన్ అందజేశారు. ఈ మిషన్ ద్వారా మహిళలు అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిలక్ రావు మరో పీకో మిషన్ అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తోట రాజశేఖర రెడ్డి, శ్రీధర్, ట్రైనర్ కళావతి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ స్నాతకోత్సవం-26

**ఖైరతాబాద్, జూన్ 15 (జనం సాక్షి) :** బేగంపేట్ లోని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 2026 స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్‌పీఎస్ క్యాంపస్‌లోని షాహీన్ వేదికపై జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పట్టభద్రు లైన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,అధ్యాపకులు , పూర్వ విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి క్రితి ఖర్బందా ముఖ్య అతిథిగా హాజరుకాగా నటుడు పుల్కిట్ సామ్రాట్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులు తమ విద్యా, వృత్తిపరమైన జీవితాల్లో కొత్త అధ్యాయా న్ని ప్రారంభిస్తున్న సందర్భంగా ఈ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలు, వివిధ వృత్తి రంగా ల్లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న విద్యార్థుల విద్యా ప్రస్థానంలో ఈ స్నాతకోత్సవం కీలక మైలు రాయిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. వి ద్యా ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలు, సృజ నాత్మకత, సామాజిక బాధ్యత, దృఢ సంకల్పం వంటి విలువలను కూడా ఈ వేడుక ప్రతిబింబించిందన్నారు. విద్యార్థులు సాధించిన విజయాలు, సమాజానికి అందించిన సేవలను గుర్తిస్తూ ప్రత్యేక సత్కారాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మా ట్లాడిన కృతి ఖర్బందా, పుల్కిత్ సామ్రాట్‌లు వి ద్యార్థులు తమ లక్ష్యాలను ఆత్మవిశ్వాసం, నిజా యితీ, పట్టుదలతో సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్కంద్ బాలి మాట్లాడుతూ పట్టభద్రత అనేది విద్యా ప్ర యాణం ముగింపు కాదని, జీవితాంతం కొనసాగే అభ్యాసం,నాయకత్వం, లక్ష్యసాధనకు నాంది అని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యతో పాటు భవిష్య త్తుకు సిద్ధమైన, కరుణామయమైన, దృఢమైన వ్యక్తులను తీర్చిదిద్దడమే హెచ్‌పీఎస్ లక్ష్యమని తెలిపారు. 2026 బ్యాచ్ విద్యార్థులు పాఠశాల విలువలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. సంపూర్ణ విద్య, భవిష్యత్ నాయకుల తయారీ పట్ల సంస్థ నిబద్ధతను ప్రతి బింబించిన ఈ స్నాతకోత్సవ వేడుకల్లో విద్యార్థు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ మజ్దూర్ కాలనీ పార్కు గోడ నిర్మాణంలో సెట్ బ్యాక్ పాటించాలి

## మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి డిమాండ్

**హయాత్‌నగర్, జూన్ 15 (జనం సాక్షి)**

హయాత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో మున్సిపల్ అధికారులు నిర్మిస్తున్న పార్కు ప్రహరీ గోడ విషయంలో నిబంధనల ప్రకారం 'సెట్ బ్యాక్' వదలాలని మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు నాయక్, ప్రకాష్ తదితరులతో కలిసి ఆయన నిర్మాణంలో ఉన్న పార్కు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ డిఫెన్స్ కాలనీ నుండి బంజారా కాలనీ, మునుగనూరు, తోరూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి అత్యంత రద్దీగా ఉంటుందని తెలిపారు. ఈ మార్గంలో ప్రతిరోజూ స్కూల్ బస్సులు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుండటంతో రహదారి వెడల్పు తగ్గితే భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రైవేట్ వ్యక్తులు భవనాలు నిర్మించేటప్పుడు మున్సిపల్ నిబంధనల ప్రకారం 'సెట్ బ్యాక్' వదులుతున్నారని, అయితే మున్సిపల్ అధికారులు స్వయంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ పార్కు ప్రహరీ గోడను రోడ్డు మీదికి జరిపి నిర్మించడం సరికాదని విమర్శించారు. ప్రజల, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించి పార్కు గోడ నిర్మాణంలో 'సెట్ బ్యాక్' నిబంధనలు పాటించాలని, రోడ్డు మీదికి వచ్చిన నిర్మాణాన్ని వెనక్కి జరిపి రహదారి వెడల్పును కాపాడాలని డిమాండ్ చేశారు. నిబంధనలు అందరికీ సమానంగా అమలు కావాలని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిర్మాణాన్ని సరిచేయాలని సామ తిరుమల రెడ్డి, రాజు నాయక్, ప్రకాష్ కోరారు.





# రంగస్థల కళాకారుల సమైక్యకు నూతన షెడ్డు

## నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

## ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేత

**హయత్ నగర్ , జూన్ 15 (జనం సాక్షి) :** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ను వారి కార్యాలయంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రంగస్థలం కళాకారుల అభిమాన సమైక్య సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర రంగస్థలం కళాకారుల అభిమాన సమైక్య కోసం నూతన షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు ఎంపీని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీ ఈటల రాజేందర్ స్పందిస్తూ, కళాకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే నూతన షెడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రంగస్థలం కళాకారుల అభిమాన సమైక్య అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్లు, చీఫ్ అడ్వైజర్ సోమయాజులు, సెక్రటరీ వర్ధిని, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వి.వి. సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, సభ్యులు నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# దుర్గంధ భరితమైన విజయదుర్గ దేవాలయ పరిసరాలు

**అంబర్పేట్ జూన్ 15 (జనం సాక్షి) :** వరదనాళాలు వ్యర్థాలతో దాదాపుడిపోయింది. చుక్క నీరు కూడా ముందు పోలేని పరిస్థితి ఆనాలకు అడ్డంగా ఇనుప జాలి అడ్డుగా వేశారు. అందులో వ్యర్థ పదార్థాలన్నీ ఇరుక్కుని నీటి చుక్కలను ముందుకు ప్రవహించటం లేదు. అంబర్ పేట్ ప్రేమనగర్ సి పి ఎల్ లైన్ వద్ద విజయదుర్గా దేవి ఆలయం ఉన్నది. ఈ ఆలయానికి ఆనుకుని ఉన్న నాలాలో నీరు ప్రక్కలకు ప్రవహించి చెరువులను తలపిస్తుంది, ఈ నీటి నుండి విపరీతమైన దుర్గంధం వెదజల్లుతున్నదని, ఈ దుర్గం దాన్ని పీల్చలేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ యాదయ్య, ట్రెజరర్ రాజేశ్వర్, పూజారి విజయ్ కుమార్ పలు దఫాలుగా విన్నపాలు చేశారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.





# రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదానం చేసిన అనంతరం సర్టిఫికెట్లతో యువకులు

**బంట్వారం, జూన్ 15 (జనంసాక్షి)** బంట్వారం మండలంలో రక్తదానం ప్రాణదానంతో సమానమని పలువురు అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మండలం లోని బొపునారం గ్రామానికి చెందిన యువకుడు ప్రవీణ్ కుమార్ తన మిత్రులతో కలిసి ఆదివారం వికారాబాద్ ప్రభుత్వ ఆస్ప త్రిలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ.. రక్తదానం అనేది ప్రాణదానం వంటిదని తెలిపారు. సమాజంలో రక్తం కొరత కారణంగా అనేక మంది రోగులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితులను నివారించేందుకు యువత ముందుకు వచ్చి స్వచ్ఛం దంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

# 21న వీరశైవ సమాజ నూతన కార్యవర్గ ప్రమాణం

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వానం



**తాండూరు జూన్ 15(జనంసాక్షి) :** వీరశైవ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఈ నెల 21న ఘనంగా నిర్వహించ నున్నారు. సోమవారం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి యాలాల మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా సమాజం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సమాజ పెద్దలు కోరారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను వీరశైవ సమాజ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సద్వినియోగం చేసుకోవాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి
## అడ్డగుట్టలో బిజెపి కార్యకర్తల సమావేశం

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బిజెపి నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా భాగస్వామ్యం కావాలని ఆ పార్టీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. అడ్డగుట్టలో డివిజన్ అధ్యక్షురాలు సౌందర్య ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చూడాలన్నారు. బూత్ స్థాయిలో దొంగ ఓట్లను, మరణించిన వారివి, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఓటర్ల వివరాలను గుర్తించి, వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలను కోరారు. ఎన్నికల అధికారులతో నిత్యం మమేకమవుతూ ఈ సవరణ ప్రక్రియలో పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. బిజెపి రాష్ట్ర టీచర్స్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఓటరు సవరణ ప్రక్రియలో పాల్గొనే విధానంపై, పార్టీ యాప్ వినియోగంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ నెల రోజుల పాటు పార్టీ ఇచ్చిన దిశానిర్దేశం ప్రకారం బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ-2) అందరూ సమర్థవంతంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శంకర్, హంసరాజ్, ఉదయ్ యాదవ్, సాయన్న, శివాజీ, అశ్విత, కళావతి, విజయ్, శ్రీనివాస్, సాయి గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.



# మోదీ 12ఏళ్ల పాలనలో దేశ అభివృద్ధికి బలమైన పునాది

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్

**సికింద్రాబాద్(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ 12ఏళ్ల పాలనలో దేశ అభివృద్ధికి బలమైన పునాది పడిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, సంక్షేమం, జాతీయ భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో చారిత్రాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, అధికార ప్రతినిధి సంఘప్ప హాజరై మాట్లాడారు. 2014 నుంచి విశ్వాసం, అభివృద్ధి, జనక కళ్యాణం లక్ష్యంతో కేంద్రం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. జీఎస్టీ, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థను అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, పీఎం ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ వంటి పథకాలు పేదలు, మహిళల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. వందే భారత్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలతో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని, యూపీఐ డిజిటల్ చెల్లింపులు, డీబీటీ ద్వారా అవినీతి రహిత పాలన సాగుతోందని వివరించారు. జాతీయ భద్రతలో రాజీ పడకుండా సర్జికల్




స్ట్రైక్స్, ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకున్నారు. కార్యక్రమంలో మహంకాళి జిల్లా ఇన్చార్జ్ నందనం దివాకర్, సీనియర్ నాయకులు వెంకటరమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షుడు కనకట్ల హరి, మద్దెర్ల శ్యాంసుందర్, నాగేశ్వర్ రెడ్డి, మహిళా నాయకురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ - శ్రీనగర్ కాలనీలలో వీధి దీపాల సమస్యకు పరిష్కారం

## ప్రజల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)

**ఉప్పల్, జూన్ 15 (జనంసాక్షి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ, శ్రీనగర్ కాలనీలలో వీధి దీపాలు పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటి కారణంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు మరియు ఉద్యోగులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానికులు కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. సమస్య ఉన్న ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులను అక్కడికి తీసుకెళ్లి వీధి దీపాల సమస్యను ప్రత్యక్షంగా పరిశీలింపజేశారు. అనంతరం సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత శాఖ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు సమస్యాత్మక ప్రాంతాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట్ల కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ




సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, విద్యార్థులు, వృద్ధులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు. కాలనీల అభివృద్ధి, ప్రజల భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. వీధి దీపాల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఇర్షాద్ ఖాన్, మందుముల పరమేశ్వర్ రెడ్డి మరియు సహకరించిన అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

## అర్జీలను సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాలి
## అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 15 (జనంసాక్షి):**

ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, జాప్యం లేకుండా పరిష్కరించాలని మేడ్చల్--మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్వో మాలతితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 95 దరఖాస్తులను స్వీకరించారు. భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌరసరఫరాలు, గృహాలు, ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన వినతులను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసంతో ప్రజలు వ్యయప్రయాసలకు ఓర్చి కలెక్టరేట్‌కు వస్తున్నారని అన్నారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారిపై ఉన్న బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చూడాలని, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అదేవిధంగా, ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే అందుకు గల కారణాలను స్పష్టంగా, పూర్తి వివరాలతో అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజలకు సరైన సమాచారం అందించడం ద్వారా పారదర్శక పరిపాలనను మరింత బలోపేతం చేయవచ్చన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులపై చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పందుల బెడద నుంచి గ్రామ ప్రజలను, పంటలను రక్షించాలి

## మండల కేంద్రంలో పందుల నివారణ కోసం చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి, జూన్ 15 (జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో పందుల బెడద నుండి ప్రజలను,పంటలను కాపాడాలని ఎంపీడీవో సీతారామమ్మకు సోమవారం కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..మండలం కేంద్రంలో పందుల బెడదతో చాలా ఇబ్బందులు పడుతున్నామని,పందులను విచ్చలవిడిగా విడిచిపెట్టడం ద్వారా నేరుగా ఇళ్లలోకి ప్రవేశించి తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నాయని వాపోయారు.అవి విదజల్లే తీవ్రమైన దుర్వాసన ద్వారా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని,పంట పొలాలను సైతం నాశనం చేస్తూ జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వర్షాకాలంలో పందులతో విష జ్వరాలు,మెదడు వ్యాపు వ్యాధులు,ఎబోలా వైరస్,లాంటి రోగాలు పుట్టుకొస్తాయని వీటిని వీలైనంత తొందరలో అరికట్టకపోతే ప్రజలు విష జ్వరాలకు గురవుతారని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పందుల పెంపకం దారులపై వెంటనే చర్యలు తీసుకుని పంట పొలాలను మరియు గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అవాంఛ నర్సింహా రాజురెడ్డి,పుట్ట పాండు,తుమ్మ నరసింహ, తిరుపతయ్య, మీసేవ మల్లేష్,పోతుగంటి గణేష్,కటిక వెంకటేష్, పురుషోత్తం, పోతుగంటి సురేష్, బైండ్ల శేఖర్,పోతుగంటి మహేష్,పోతుగంటి కృష్ణ, సుదర్శన్, పోతుగంటి ఉపేందర్, రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీఐలు, హెచ్ఐవీ నిర్ధారణ-చికిత్సల్లో తాజా పరిణామాలపై వైద్యులకు అవగాహన

## అనురాగ్ యూనివర్సిటీలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం విజయవంతం



**ఘట్కేసర్ , జూన్ 15 (జనంసాక్షి) :** లైంగిక సంక్రమణ వ్యాధులు (ఎస్టీఐలు), హెచ్ఐవీ నిర్ధారణ, నివారణ, చికిత్సల్లో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై వైద్య నిపుణులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అనురాగ్ యూనివర్సిటీ పరిధిలోని పోచారం నీలిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చర్మవ్యాధులు, సుఖవ్యాధులు, కుష్ఠు వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో “ఎస్టీఐలు మరియు హెచ్ఐవీపై క్లినికల్ అవగాహన, నిర్ధారణలో కీలకాంశాలు, అభివృద్ధి చెందుతున్న చికిత్సలు” అనే అంశంపై ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్, జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, యూనివర్సిటీ సీఈఓ ఎస్. నీలిమ, నీలిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ డా. లక్ష్మీ ప్రసన్న మార్గదర్శకత్వంలో కార్యక్రమం జరిగింది. చర్మవ్యాధులు, సుఖవ్యాధులు, కుష్ఠు వ్యాధుల విభాగాధిపతి డా. రాజ్యలక్ష్మి కె. ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. సుమంత్, డా. అక్షిత, పీజీ విద్యార్థులు డా. జ్యోత్స్న, డా. రియా, డా. శ్రీయ, డా. నిఖిత పాల్గొన్నారు. సూక్ష్మజీవ శాస్త్ర విభాగానికి చెందిన డా. యోనా ఎం., డా. లక్ష్మీ వసంత సమన్వయకర్తలుగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర శాఖ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలజిస్ట్స్, వెనీరియాలజిస్ట్స్ అండ్ లెప్రాలజిస్ట్స్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షురాలు డా. సుధారాణి, గౌరవ కార్యదర్శి డా. నాజియా నౌషీన్, అధ్యక్ష ఎన్నికైన డా. రాజేత దామిశెట్టి, కార్యవర్గ సభ్యులు మద్దతు అందించారు. రాష్ట్రంలోని వివిధ వైద్య కళాశాలలు, ఆరోగ్య సంస్థలకు చెందిన 200 మందికి పైగా వైద్యులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాకినాడకు చెందిన ప్రముఖ నిపుణుడు డా. వడ్రేవు రవి ప్రత్యేక అతిథి వక్తగా హాజరై శాస్త్రీయ అంశాలపై ప్రసంగించారు. హెచ్ఐవీ, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), లైంగిక సంక్రమణ వ్యాధుల ఆధునిక నిర్ధారణ పద్ధతులపై నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాల్గొన్న వైద్యులకు ప్రాయోగిక శిక్షణ అందించడంతో పాటు క్లినికల్ సేవల్లో ఉపయోగపడే పలు అంశాలను వివరించారు. దేశంలో సుమారు 23 నుంచి 25 లక్షల మంది హెచ్ఐవీతో జీవిస్తున్నారని, ప్రతి ఏడాది దాదాపు 29 లక్షల ఎస్టీఐ కేసులు నమోదవుతున్నాయని పేర్కొంటూ, ఇటువంటి శాస్త్రీయ కార్యక్రమాలు వైద్యుల నైపుణ్యాలను పెంపొందించడంలో, ముందస్తు నిర్ధారణను ప్రోత్సహించడంలో, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.



# 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు ఎప్పుడు?

## ఘట్‌కేసర్ ఆర్ఓబీపై బీజేపీ ఆగ్రహం



**ఘట్‌కేసర్, జూన్ 15 ( జనం సాక్షి ):** ఘట్‌కేసర్‌లో గత 17 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్‌కేసర్ ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్ఓబీ నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం వెనుక కారణాలపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్లు తమకు బిల్లులు విడుదల కావడం లేదని చెబుతున్నందునే పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఆర్ఓబీ పనుల జాప్యంపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు హామీలు ఇవ్వడం కాకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించిన ఆయన, ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే జాతీయ రహదారి-163ను దిగ్బంధించి ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఘట్‌కేసర్ ప్రజల చిరకాల నిరీక్షణకు ముగింపు పలుకుతూ ఆర్ఓబీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పడిగెం వీరేశం, పసులాది చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్, యువ మోర్చా అధ్యక్షుడు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకుడు బాల నరసింహ, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నోటిఫికేషన్ల కోసం ఓయూలో నిరుద్యోగుల భారీ ధర్నా

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరుద్యోగులు భారీ నిరసన చేపట్టారు. క్యాంపస్‌లోని అంబేద్కర్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు విద్యార్థి యువత భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నాకు బైఠాయించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. ప్రభుత్వం కేవలం 5 వేల పోలీస్ పోస్టులకే పరిమితం కాకుండా, 20 వేల ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలతో నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. అలాగే మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు జంగయ్య, రామకృష్ణ, శ్రీకాంత్, నాగేందర్ రావు, రాజు, కవిత, భార్గవి, సైదులు, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గండికోట విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్(జనంసాక్షి):** టీడీపీ తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఆయనకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో టీడీపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కాసుల సుదర్శన్ రెడ్డి, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్యపోగు రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శులు బొట్టు సురేష్, సత్యనారాయణ, విక్రమ్ ముదిరాజ్ పాల్గొని విజయ్ కుమార్‌కు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.



# 22-ఏ జాబితాలో పోచారం, ఘట్‌కేసర్ ప్రైవేటు భూములు

## రిజిస్ట్రేషన్లకు అడ్డంకులు

### నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించాలని కలెక్టర్‌కు బిల్డర్ల వినతి

**ఘట్‌కేసర్, జూన్ 15 (జనంసాక్షి ):** పోచారం, ఘట్‌కేసర్ ప్రాంతాలకు చెందిన పలు ప్రైవేటు భూములు సెక్షన్ 22-ఏ నిషేధిత జాబితాలో కొనసాగుతుండటంతో భూ యజమానులు, బిల్డర్లు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిల్డర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం సమర్పించారు. పోచారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 50లో మొత్తం 244 ఎకరాల భూమి ఉండగా, అందులో కేవలం 102.01 ఎకరాలు మాత్రమే హౌసింగ్ బోర్డుకు చెందినవని తెలిపారు. మిగిలిన భూమి ఇప్పటికే నివాస లేఅవుట్లు, కాలనీలుగా అభివృద్ధి చెందినప్పటికీ మొత్తం సర్వే నంబర్‌ను 22-ఏ పరిధిలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అదేవిధంగా పోచారం గ్రామంలోని సర్వే నంబర్లు 2, 6, 7, 8, 9, 10, 12, 13, 36, 41, 44, 45, 48, 49, 50, 51, 54ల పరిధిలోని భూములు ఇప్పటికే లేఅవుట్లు, గృహ స్థలాలు, నివాస కాలనీలుగా అభివృద్ధి చెందినప్పటికీ ఇప్పటికీ నిషేధిత జాబితాలో కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఘట్‌కేసర్ సబ్-రిజిస్ట్రార్ పరిధిలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు బిల్డర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పలు ప్రైవేటు పట్టా భూములు, లేఅవుట్లలోని ప్లాట్లు 22-ఏ జాబితాలో ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, దీనివల్ల భూ యజమానులు, కొనుగోలుదారులు, రియల్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల్లో అనేక సంవత్సరాల క్రితమే ప్రభుత్వ అనుమతులతో అభివృద్ధి చేసిన లేఅవుట్లలోని ప్లాట్లపై కూడా ఆంక్షలు కొనసాగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రైవేటు భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ భూములను మాత్రమే 22-ఏ జాబితాలో కొనసాగిస్తూ మిగిలిన పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని బిల్డర్లు కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి, ప్రభుత్వ భూములు మరియు ప్రజా ఆస్తుల రక్షణకు ప్రాధాన్యత ఇస్తూనే నిజమైన భూ యజమానులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే సబ్-రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని హామీ ఇచ్చారు.



# పందుల బెడద నుంచి గ్రామ ప్రజలను, పంటలను రక్షించాలి

**తలకొండపల్లి జూన్15(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో పందుల బెడద నుండి ప్రజలను,పంటలను కాపాడాలని ఎంపీడీవో సీతారామమ్మకు సోమవారం కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..మండలం కేంద్రంలో పందుల బెడదతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, పందులను విచ్చలవిడిగా విడిచిపెట్టడం ద్వారా నేరుగా ఇళ్లలోకి ప్రవేశించి తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నాయని వాపోయారు.అవి విదజల్లే తీవ్రమైన దుర్వాసన ద్వారా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, పంట పొలాలను సైతం నాశనం చేస్తూ జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వర్షాకాలంలో పందులతో విష జ్వరాలు,మెదడు వ్యాపు వ్యాధులు, ఎబోలా వైరస్,లాంటి రోగాలు పుట్టుకొస్తాయని వీటిని వీలైనంత తొందరలో అరికట్టకపోతే ప్రజలు విష జ్వరాలకు గురవుతారని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పందుల పెంపకం దారులపై వెంటనే చర్యలు తీసుకుని పంట పొలాలను మరియు గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అవాంఛ నర్సింహా రాజురెడ్డి,పుట్ట పాండు,తుమ్మ నరసింహ,తిరుపతయ్య,మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్,కటిక వెంకటేష్,పురుషోత్తం,పోతుగంటి సురేష్, బైండ్ల శేఖర్,పోతుగంటి మహేష్,పోతుగంటి కృష్ణ, సుదర్శన్, పోతుగంటి ఉపేందర్,రమేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.



# పోలీస్ సిబ్బందిపై దాడి.. పెట్రోలింగ్ వాహనం ధ్వంసం!

### ఒకరికి గాయం.. నిందితులపై కేసు నమోదు

**మల్కాజిగిరి జూన్ 15(జనంసాక్షి) :** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మౌలాలి భరత్ నగర్‌లో ఆదివారం రాత్రి తీవ్ర కలకలం రేగింది. శాంతిభద్రతలను కాపాడేందుకు వెళ్లిన పోలీసులపై కొందరు వ్యక్తులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ఓ పోలీస్ కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. అలాగే పోలీస్ పెట్రోలింగ్ వాహనం, ట్యాబ్ ధ్వంసమయ్యాయి. ఎస్ఐ గణేష్ బాబు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం మౌలాలి భరత్ నగర్‌లోని పెద్దమ్మతల్లి దేవాలయం సమీపంలో ఇద్దరు అన్నదమ్ములు, మరికొందరు స్థానికులతో గొడవ పడుతూ న్యూసెన్స్ సృష్టిస్తున్నట్లు సమాచారం అందింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఏఆర్పీసీ కె. సాయికిరణ్, ఎస్పీఓ సురేష్‌లతో కలిసి పెట్రోలింగ్ వాహనంలో వెంటనే ఘర్షణ జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ గొడవ పడుతున్న




వారిని వారించేందుకు, పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ క్రమంలో భరత్ నగర్‌కు చెందిన పెలిమరి శివకుమార్ (36), శ్రవణ్ మరికొందరితో కలిసి పోలీసుల విధులకు తీవ్ర ఆటంకం కలిగించారు. అంతటితో ఆగకుండా పోలీసుల పై రాళ్లతో దాడి చేశారు. ఈ రాళ్లదాడిలో కానిస్టేబుల్ సాయికిరణ్ కుడిచేతికి గాయమైంది. అలాగే నిందితులు పోలీస్ పెట్రోలింగ్ వాహనం టూ09 గ్రా 3528 ముందు అద్దం, విధుల్లో ఉపయోగించే పోలీస్ ట్యాబ్‌ను పూర్తిగా ధ్వంసం చేశారు. గాయపడిన కానిస్టేబుల్ సాయికిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# విద్యార్థుల కోసం బాత్‌రూమ్‌లు శుభ్రం చేసిన చేవెళ్ల ఎంపీ

### స్వచ్ఛ్ ట్రక్‌తో 510 స్కూళ్లలో టాయిలెట్లు శుభ్రం : ఎంపీ కొండా
### యాలాల్ స్కూల్‌లో స్వయంగా టాయిలెట్లు కడిగి ఆదర్శంగా నిలిచిన ఎంపీ

**యాలాల జూన్ 15 ( జనంసాక్షి ) :** ప్రభుత్వ పాఠశాలలు సోమవారం నుంచి ప్రారంభ మవుతున్న నేపథ్యంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి యాలాల్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన టాయిలెట్లు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో స్వయంగా బాత్‌రూమ్‌లు కడిగి అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత పదేళ్లుగా జేకేఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ్ ట్రక్" ప్రాజెక్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లను శుభ్రపరుస్తున్నామని తెలిపారు. ఒక ట్రక్కుతో 30 పాఠశాలల్లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు 17 ట్రక్కులతో 510 ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించిందని, ప్రతిరోజూ విద్యార్థుల కోసం టాయిలెట్లను శుభ్రంగా ఉంచుతున్నామని వివరించారు. అనంతరం



యాలాల్ జెడ్పీహెచ్‌ఎస్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎంపీలాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన తాగునీటి బోర్లను ప్రారంభించారు. మండల విద్యాధికారి, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. తర్వాత బాలికల హాస్టల్, వంటశాలను పరిశీలించిన ఎంపీ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం తన బాధ్యతగా చేయాల్సిన పనులన్నీ తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బడి గంట మోగింది..**

# సందడిగా మొదలైన కొత్త విద్యాసంవత్సరం

### విద్యార్థుల కోలాహలంతో కళకళలాడిన పాఠశాలలు
### ప్రభుత్వ బడుల్లోనూ ప్రైవేట్‌కు దీటైన విద్య: డైరెక్టర్ నవీన్ నికోలస్

**అల్వాల్, జూన్ 15 (జనంసాక్షి):**
వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు సోమవారం పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యాసంవత్సరం తొలి రోజే విద్యార్థుల రాకతో పాఠశాలలు సందడిగా మారాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. పలుచోట్ల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. అల్వాల్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నూతన విద్యాసంవత్సర ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్, డైరెక్టర్ డాక్టర్ ఇ. నవీన్ నికోలస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి రేణుక దేవి పాల్గొన్నారు. విద్యార్థులను తరగతి గదుల్లోకి ఆహ్వానిస్తూ ఉపాధ్యాయులు ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఉచిత నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో అందజేస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకుని తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి



చేశారు.

**ప్రతిభావంతులకు ప్రోత్సాహం**

గత విద్యాసంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మేరీ టీచర్ ప్రకటించిన నగదు ప్రోత్సాహక బహుమతులను డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ తహశీల్దార్ రాములు, ఏఎంఓ వేణు, ఎంఈఓ మురళీకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఉపాధ్యాయులు సునీత, హారతి మేరీ, ఇందిరా, రమాదేవి, వెంకటయ్య, లక్ష్మణ్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీజీఓ సంఘం

**ముషీరాబాద్, జూన్ 15 (జనం సాక్షి):** భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సోమవారం ప్రజా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ బ్యాగరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలు మరింత విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటూ సంఘం తరఫున హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేశారు.

## పరుశురాములు కుటుంబాన్ని పరామర్శించిన సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**యాలాల జూన్ 15(జనంసాక్షి)** తాండూర్‌లో హఠాత్మరణం చెందిన మన్నపురం పరుశురాములు కుటుంబాన్ని ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు.



మరణ వార్త తెలుసుకున్న వెంటనే సోమవారం బుయ్యని శ్రీనివాస్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి చేరుకున్నారు. మృతునికి సంతాపం తెలిపి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరుశురాములు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత టిఫిన్స్ పంపిణీ ప్రారంభం



**రాజేంద్రనగర్,జూన్15(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత అల్పాహారం కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు హాజరు శాతం, చదువుపై ఆసక్తి పెంచేందుకు దోహదపడుతుందని మాజీ కౌన్సిలర్ కె .రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మణికొండ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉచిత అల్పహార కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులకు ఇడ్లీ, పాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలు విరగడంతో మనస్తాపం

### వృద్ధుడి ఆత్మహత్య

**శంషాబాద్, జూన్15 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామానికి చెందిన జొన్నాడ నారాయణ (78) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇటీవల కాలు విరిగి మంచానికే పరిమితమైన ఆయన మనస్తాపంతో ఈ నెల 2న పురుగుల మందు తాగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స కోసం గాంధీ



ఆస్పత్రికి తరలించగా జూన్ 14న మృతి చెందారు. మృతుడి మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని కుటుంబ సభ్యులు పేర్కొనడంతో శంషాబాద్ పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేశ్వపూర్-సికింద్రాబాద్ మధ్య కొత్త 242కె

## బస్సు సర్వీస్ ప్రారంభం



**శామీర్ పేట్, జూన్ 15(జనం సాక్షి ) :** ప్రయాణికులు,విద్యార్థులు, ఉద్యోగుల సౌకర్యార్థం కేశ్వపూర్ నుండి సికింద్రాబాద్ వరకు కొత్తగా 242కె బస్సు సర్వీస్‌ను కుషాయిగూడ డిపో అధికారులు ఏర్పాటు చేశారు.ఈ బస్సు సర్వీస్‌ను జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్,స్థానిక కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు స్థానిక ప్రజల నుంచి చాలా కాలంగా బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తోందని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రతిరోజూ సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ కొత్త సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.స్థానిక కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి స్పందించి బస్సు సౌకర్యం కల్పించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కు, ఆర్టీసీ అధికారులకు ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ బస్సు సర్వీస్‌ను గ్రామస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.రవాణా సౌకర్యాల అభివృద్ధి తో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నగరంతో అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు యన్ వెంకట్ రెడ్డి,ఆర్ భూపాల్,కె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి



**మల్కాజిగిరి జూన్ 15(జనంసాక్షి) :** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీనదయాళ్ రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినాయక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సోమవారం జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత గంగ్వార్ కు వినతిపత్రాన్ని అందజేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దీనదయాళ్ నగర్ రోడ్డు అభివృద్ధి పనులకు బడ్జెట్ కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం శోచనీయమన్నారు. దీనివల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని, గౌరీశంకర్ అపార్ట్మెంట్స్ నుండి దీనదయాళ్ రోడ్ వరకు ఉన్న ఫుట్‌పాత్ తొలగింపు సమస్యను కూడా ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ ఫుట్‌పాత్ కారణంగా ప్రధాన రహదారి ఇరుకుగా మారిందని, ఫలితంగా తరచూ వాహనాలు నిలిచిపోతూ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. స్థానికుల భద్రతను దృష్ట్యా ఆ ఫుట్‌పాత్‌ను వెంటనే తొలగించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాల పంపిణీ

**శామీర్ పేట్, జూన్ 15(జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు సోమవారం రోజు పునఃప్రారంభమైన సందర్భంగా శామీర్‌పేట్ డివిజన్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు.శామీర్ పేట్ డివిజన్ పరిధిలోని దేవర యాంజాల్, తూంకుంట, పోతాయిపల్లి, సింగాయి పల్లి గ్రామాల్లోని మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి కమలాకర్, ప్రధానోపాధ్యాయులు బాలేష్,వెంకట రెడ్డి,శేఖర్, వెంకట్రాంరెడ్డి,కల్యాణి,సంధ్యారాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ,విద్యా కార్యక్రమా లను అమలు చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కట్ట మీనా కుమారి,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి,శ్రీ సీతారామస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేందం లక్ష్మీనారాయణ,మాజీ ధర్మకర్తలు గుడిసేని హరికృష్ణ, పట్నం నర్సింహారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొల్లబోయిన నాగమణి, బాణాల జనార్దన్ రెడ్డి, పిన్నింటి ధర్మారెడ్డి, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,చీరాల యాదగిరి, టీఆర్ రవీందర్ గౌడ్, మహమ్మద్ జాఫర్, చింతల నర్సింహా రెడ్డి,తిగుళ్ల మురళి గౌడ్,కత్తి రమేష్, నాయకులు తిగుళ్ల దర్శన్ గౌడ్,చింతల బల్వంత్ రెడ్డి,మిర్యాలకర్ సాయి కుమార్,భాస్కర్, హసన్ అలీ,పిన్నింటి రోహిత్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి

**చేవెళ్ల, జూన్ 15 (జనంసాక్షి)** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహ్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రజావాణీ కార్యక్రమంలో భాంగంగా ఉదయం 10.30 నుండి మధ్యహ్నాం 1 గంటల వరకు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన వినతులను పరిష్కరించేందుకు ఆయా శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిం దన్నారు. ప్రజల నుంచి 12 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇందులో మూడు రెవెన్యూ సమస్యలు, మరో 9 పెన్షన్లు ఇవ్వాలని ప్రజలు వినతులు ఇచ్చారని చెప్పారు. ప్రజలు ప్రజావాణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మోమిన్‌పేట తహసిల్దారుగా మునీరుద్దీన్ బాధ్యతలు స్వీకరణ



**మోమిన్‌పేట జూన్ 15 (జనంసాక్షి) :** మోమిన్ పేట తహసీల్దార్ గా మునిరోద్దీన్ సోమవారము మండల తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ కార్యాలయం నుండి మోమిన్ పేట తహసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ రవీందర్ దోమ మండల , తహసిల్దార్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగ తహసిల్దార్ మునీరుద్దీన్ మాట్లాడుతూ,మండల పరిధిలోని, భూ సమస్యలు, నివాసం, కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువపత్రాలు. సివిల్ సప్లై. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరిస్తామని ఆయన అన్నారు. తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో తహసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.

# మండల తహసిల్దార్‌గా మనోహర్ చక్రవర్తి



**మర్పల్లి జూన్ 15 (జనంసాక్షి)** మర్పల్లి మండల తహసిల్దార్ గా మనోహర్ చక్రవర్తి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ పురుషోత్తం బదిలీపై కుల్కచర్ల మండలానికి బదిలీ అయ్యారు. కుల్కచర్ల మండల తహసీల్దారుగా పనిచేస్తున్న మనోహర చక్రవర్తి బదిలీపై మర్పల్లి మండలానికి వచ్చి బాధ్యతలు చేపట్టారు. నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. నూతన పైసలు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

# అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమీల



**మర్పల్లి జూన్ 15 (జనంసాక్షి)** మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ ప్రమీల సోమవారం తెలిపారు. విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తుకు, ఆదర్శ పాఠశాలలో చదివే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చే విధంగా బోధించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఆదర్శ పాఠశాలలో చదివే విద్యార్థులకు అత్యాధునిక సౌకర్యాలతో ముందుకు సాగుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, డిజిటల్ తరగతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, పౌష్టిక ఆహారాలతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పదో తరగతి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతి గదులతో విద్యను బోధిస్తున్నామన్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి క్రీడలు, కరాటే శిక్షణ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రంథాలయ సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఎన్ఎంఎంఎస్, ఎన్టీఎస్ఈ స్కాలర్‌షిప్‌లకు ప్రత్యేక శిక్షణ, కంప్యూటర్ ల్యాబ్, వృత్తి నైపుణ్యాభివృద్ధి కోర్సులు, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

# మృతుని కుటుంబానికి రావులపల్లి సర్పంచ్ ఆర్థిక సహాయం



**మర్పల్లి జూన్ 15 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని గుండ్ల మర్పల్లి గ్రామానికి చెందిన జంగం దుర్గయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. సోమవారం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచిన రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నగదును గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేశం పార్టీ నాయకుల తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, బోయిని నర్సింలు, మల్లేశం, గొల్ల బీరప్ప, కావలి నర్సిములు, మైపాల్, మానెప్ప, బిచ్చప్ప, బాలయ్య, జైపాల్, సాయిల్, రాములు, గొల్ల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీలో మూడు గెస్ట్ మహిళ అధ్యాపకుల పోస్టులకు అహ్వానం

**చేవెళ్ల, జూన్ 15 (జనంసాక్షి) :** చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తుర్భాగాంధీ బాలికల కళాశాలలో 2028-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియాట్ విద్యార్థులకు తెలుగు, ఫిజిక్స్, జువాలజీ సబ్జెక్ట్ లలో ఖాళీలు ఉన్నాయని కస్తూర్భాగాంధీ బాలికల కళాశాల ప్రత్యేక అధికారిణి శ్వేతారెడ్డి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడు తూ.. విద్యార్థులకు భోధించేందుకు గెస్ట్ మహిళా అధ్యాపకులు పోస్ట్ గ్రాడుయోషన్ పాసైన మహిళ అధ్యాపకులు అర్హులు అని తెలిపారు. ఈనెల 20వ తేది సాయంత్రం 5 గంటలలోపు కెజీబివి కళాశాలలో ధరఖాస్తులు సమర్పించాల్సిందిగా సూచించారు. ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## యాచారం మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మచ్చ అనిల్ కుమార్

**యాచారం, జూన్ 15(జనం సాక్షి) :** యాచారం మండల కేంద్రంలో ఉపసర్పంచ్‌ల ఫోరం ఎన్నికల సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. స్థానిక సాయి శరణం ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ ప్రత్యేక సమావేశానికి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలు, స్థానిక సంస్థల బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, అందరి సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన అధ్యక్షుడిగా గునగల్ గ్రామ ఉపసర్పంచ్ మచ్చ అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా విస్లావత్ రాజు (తక్కళ్ళపల్లి తండా), ప్రధాన కార్యదర్శిగా దెంది మధుకర్ రెడ్డి (మేడిపల్లి) ఎన్నికయ్యారు. జాయింట్ కార్యదర్శులుగా గౌర నాగరాజు (ధర్మన్నగూడ), అనమోని రవీందర్ (కుర్మిద్దా), ఖజాంచి (ట్రెజరర్) పదవికి రెడ్డమోని శిరీష - వెంకటేష్ యాదవ్ (మల్కీజ్‌గూడ) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కమిటీని మరింత బలోపేతం చేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన ఎగ్జిక్యూటివ్ బాధ్యతలను అప్పగించారు. ఈసీ మెంబర్లుగా కుమ్మరిగూడెం మంగ కృష్ణ (యాచారం), గౌర లక్ష్మణ్ (గడ్డమల్లయ్యగూడ), నాయిని శ్రీకాంత్ (చింతుల్లా), అనిత -



రమేష్ (కొత్తపల్లి), మల్లమ్మ (మాల్), సువర్ణ - వెంకటేష్ (తక్కళ్ళపల్లి) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు తోటి ఉపసర్పంచ్‌లు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మచ్చ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి, ఉప సర్పంచ్‌ల హక్కుల సాధనకు, స్థానిక సంస్థల బలోపేతానికి అందరినీ కలుపుకొని సమిష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లోని పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా నిరంతరం శ్రమిస్తామని కమిటీ సభ్యులు వెల్లడించారు.

## కోట్‌పల్లి నూతన తహసీల్దార్‌గా ఆనంద్ రావు



**కోట్‌పల్లి జూన్ 15 (జనంసాక్షి):** కోట్‌పల్లి నూతన తహసీల్దార్‌గా ఆనంద్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌ను సాధారణ బదిలీల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేస్తూ జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేసింది.

## శంషాబాద్‌లో నీటి ముంపు ప్రాంతాలపై ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



**శంషాబాద్, జూన్15 (జనంసాక్షి) :** భారీ వర్షాల నేపథ్యంలో శంషాబాద్ జీహెచ్‌ఎంసీ సర్కిల్18 పరిధిలోని వరద నీటి నిల్వ, నీటి ముంపు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్, శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో తరచూ వరద సమస్య ఎదురైన శంషాబాద్ జంక్షన్‌ను జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ పరిశీలనలో డీసీపీ లా అండ్ ఆర్డర్ రాజేష్, డీసీపీ ట్రాఫిక్, శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, శంషాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ కుమార్, జీహెచ్‌ఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఈఈలు, ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ అధికారులు పాల్గొన్నారు. అధికారులు వర్షపు నీరు నిల్వ కావడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి ప్రవాహ మార్గాలు, రోడ్డు లెవెల్, కల్వర్టుల పరిస్థితి, నీటి పారుదల వ్యవస్థలో ఉన్న లోపాలపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. వర్షపు నీరు వేగంగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, నీటి నిల్వలను వెంటనే తొలగించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు.

## పత్తికుంట అభివృద్ధి చేసి వినాయక నిమజ్జనానికి శాశ్వత ఏర్పాట్లు చేయాలి



**రాజేంద్రనగర్,జూన్15(జనంసాక్షి) :** రాజేంద్రనగర్‌లోని పత్తికుంటను అభివృద్ధి చేసి వినాయక నిమజ్జనానికి శాశ్వత సౌకర్యాలు కల్పించాలని భాగ్యనగర్ గణేశ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గత 30 ఏళ్లుగా వేలాది వినాయక విగ్రహాల నిమజ్జనం ఈ కుంటలో జరుగుతున్నప్పటికీ, మట్టి తొలగింపు, లోతు పెంపు, షెడ్లు, రహదారి, లైటింగ్ తదితర మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వర్షాకాలం ముగిసిన వెంటనే అభివృద్ధి పనులు చేపట్టి వచ్చే వినాయక చవితి నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈ నాగేందర్ గౌడ్, రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు జి. బాబురావు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గుడిసె యాదయ్య, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు పి. రవీందర్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ. వేణుగోపాల్, డి. యాదగిరి, శశి, ఎన్. రవీందర్, హేమంత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి సర్కిల్ ప్రజావాణి కార్యక్రమం

- **డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య సమస్యల స్వీకరణ**
- **5 వినతులు అందగా త్వరిత పరిష్కారానికి ఆదేశాలు**
- **రోడ్లు, ఆక్రమణలు, శబ్ద కాలుష్యం ప్రధానం**
- **నిర్ణీత గడువులో పరిష్కారం చేపడతామని హామీ**




**నిజాంపేట్, జూన్ 15 (జనం సాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం సీఎంసీ కొంపల్లి సర్కిల్-56 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 5 వినతి పత్రాలు (అప్లికేషన్లు) అందాయి. సాయిబాబా నగర్‌లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, దెబ్బతిన్న సీసీ రోడ్ల మరమ్మతుల కోసం అంచనాలు తయారు చేసి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని, కేటీఆర్ పార్క్ వద్ద నిరంతరం జరుగుతున్న మల్బా (డెబ్రిస్) డంపింగ్ ఆక్రమణలను తొలగించాలని, సూరారం కాలనీ సిద్ధివినాయక నగర్ లేఅవుట్‌లోని 30 అడుగుల రోడ్డుపై జరిగిన ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని వినతులు అందాయి. అలాగే కొంపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఉన్న మూడు పెద్ద చెట్ల దుంగలను తొలగించాలని, వినాయక నగర్ ఫేజ్-1, రోడ్ నెం. 1లోని శ్రీ సాయి పవర్ కంట్రోల్ కంపెనీ వల్ల ఏర్పడుతున్న శబ్ద కాలుష్యానికి తోడుగా ఆ సంస్థను ఇతర ప్రాంతానికి తరలించాలని పలువురు వినతులు సమర్పించారు. డిప్యూటీ కమిషనర్ స్వీకరించిన వినతులను సంబంధిత శాఖ అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులు ప్రజల సమస్యలను ప్రాధాన్యంతో తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## విలువలతో కూడిన శిశు మందిర్ విద్యా సంస్థలను ప్రోత్సహించండి

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**రాజేంద్రనగర్,జూన్15(జనంసాక్షి) :** పిల్లల్లో విలువలతో కూడిన విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు శిశు మందిర్ వంటి విద్యాసంస్థలను ప్రోత్సహించాలని చేవెళ్ల అంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్‌పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్లే స్కూల్ను ఎంపీ ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, శిశు మందిర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. శ్రీనివాస్ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు నైతిక విలువలు, భారతీయ సంస్కృతి, ప్రాంతీయ భాషా ప్రావీణ్యంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలు యువతకు మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

- **వల్లువర్ నగర్ ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంప్ ముగింపులో పరమేశ్వర్ రెడ్డి**
- **క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం**
- **10 కోట్లతో అత్యాధునిక ఫుట్‌బాల్ మైదానాలు**
- **కాప్రా డివిజన్‌లో క్రీడా అభివృద్ధికి కృషి**



**కాప్రా, జూన్ 15 (జనం సాక్షి):** కాప్రా డివిజన్ వల్లువర్ నగర్‌లో నిర్వహించిన ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగిన ఫుట్‌బాల్ క్రీడలో శిక్షణ తీసుకున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు యువత మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడతాయని, యువతను పెడదారి పట్టకుండా క్రమశిక్షణగల పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. కాప్రా డివిజన్‌లో ఫుట్‌బాల్‌కు ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని గెలీలియో కాలనీ, వల్లువర్ నగర్, కందిగూడాలలో 10 కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో ఫుట్‌బాల్ క్రీడా మైదానాలు నిర్మించనున్నట్లు పరమేశ్వర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజేందర్, టీపీసీసీ ఎక్స్-సర్వీస్‌మెన్ విభాగం చైర్మన్ పి. రాజేంద్రన్, విజయ్ రెడ్డి, జాతీయ కార్యదర్శి, జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు పి. ధర్మేందర్, టీఎఫ్‌ఏ లైసెన్స్‌డ్ కోచ్ పి.డి. ఇమ్మాన్యుయేల్, ఫుట్‌బాల్ కోచ్ వి. శివకుమార్, ప్రధాన కార్యదర్శి పి. గుణశేఖర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ నాయకులు పడమటి మల్లారెడ్డి, బాబురావు, జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, గుణశేఖర్, రాకేష్ యాదవ్, మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, రాజశీలన్, కౌకుంట్ల ప్రకాష్ రెడ్డి, అజీజ్, లింగం పాల్గొన్నారు.